జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
సోమవారం | 29 | జూన్ | 2026 ◆ పేజీలు : 8



## ఆరోగ్యవంతమైన బాల్యం కోసం రెండు చుక్కలు : ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి, జూన్ 29 (ప్రజాజ్యోతి)** ఆరోగ్యవంతమైన బాల్యం కోసం రెండు చుక్కలు వారికి జీవితాంతం రక్షణ కవచంలా ఉంటుందని, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆదివారం దేశవ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ

మిగతా 2 లో...



# అభివృద్ధి, సంక్షేమం ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పాలేరు నియోజకవర్గం లో రూ. 350 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి

**ఖమ్మం ప్రతినిధి, జూన్ 28 ప్రజాజ్యోతి** అభివృద్ధి, సంక్షేమం ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గం లో ఆదివారం నేలకొండ పల్లి మండలంలోని గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. నేలకొండపల్లి మండ లం అప్పలన ర్సింహాపురం నుండి గండ్రాయి వరకు రూ. 3 కోట్ల10 లక్షల అంచనా వ్యయంతో చేపట్ట నున్న బీటీ రహదారి నిర్మాణ పనులకు, సుమారు రూ. 20 లక్షల అంచ నా వ్యయంతో నూతన చేప్టనున్న కొర ట్లగూడెం గ్రామపంచాయతీ కార్యాలయాల నిర్మా ణ పనులకు శంకుస్థాపన చేశారు. రాజారాంపేటలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం ద్వారా

మిగతా 2 లో...

## రైతు ఆశీర్వాద సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- జిల్లావ్యాప్తంగా భారీగా తరలివచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**చింతకాని జూన్ 28 ప్రజాజ్యోతి :** మధిర నియోజకవర్గం చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్ లో ఈ నెల 30న నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను రాష్ట వ్యవసాయ,మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం వ్యవసాయ శాఖ కార్యదర్శి కె.సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి.గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా రైతులు భారీ సంఖ్యలో ఈ సభకు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణం, ప్రధాన వేదిక, రైతుల కూర్చునే ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధికారులకు

మిగతా 2 లో...

## సోషల్ మీడియా స్పందనతో నిమిషాల్లో లభించిన బాబు ఆచూకీ

- తల్లిదండ్రులకు అప్పజెప్పిన రూరల్ ఎస్ ఐ హరికృష్ణ....




**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి :** ఆడుకుంటూ బయటికి వెళ్లి క్షణాల్లో కనిపించకుండా పోయిన కుమారుడి కోసం తల్లిదండ్రులు ఆందోళనతో వెతికిన వేళ.. సోషల్ మీడియా ఆశా కిరణంగా మారి చివరకు చిన్నారిని సురక్షితంగా వారి ఒడికి చేర్చిన హృదయాన్ని కదిలించే ఘటన ఆదివారం చోటుచేసుకుంది. పంపింగ్ వెల్ రోడ్డు 30వ డివిజన్ కు చెందిన అయాన్ ఇంటి ముందు అమాయకంగా ఆడుకుంటూ ఉండ గా ఒక్కసారిగా కనిపించకుండా పోయాడు. కుమారుడు కనిపించకపోవడంతో

మిగతా 2 లో...

## రాష్ట్రంలో మహిళ సంఘాలకు రైస్ మిల్లులు

- నేలకొండపల్లి లో లాంచనంగా ప్రారంభిస్తాం.
- ఇందిరమ్మ ఇళ్లు...మూడు, నాల్గోవ విడత కూడా ఇస్తాం.
- రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి శ్రీనివాస రెడ్డి



**నేలకొండపల్లి, జూన్ 28 ప్రజాజ్యోతి:** రాష్ట్రంలోని మహిళలను కోటేశ్వరులను చేసే భాగంగా మహిళలకు రైస్ మిల్లులు కూడ అందించే ప్రక్రియ ను చేపడుతున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని అప్పలనరసింహాపురం, రాజారాం పేట, కోరట్లగూడెం గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఆదివారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో

మిగతా 2 లో...

## ఆరోగ్యవంతమైన బాల్యం కోసం రెండు చుక్కలు





(మొదటి పేజీ తరువాయి...)

ఆసుపత్రి, గంగారం పీహెచ్సీ, బస్టాండ్ ఆవరణంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. చిన్నారులకు రెండు చుక్కలు పల్స్ పోలి యో వేసిన అనంతరం ఆమె మాట్లా డుతూ, రెండు చుక్కల ద్వారా చిన్నారుల జీవితాంతం పోలియో రాకుం డా, ఒక రక్షణ కవచం లాగా పనిచేస్తుందని, అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో వేపించాలని అన్నా రు. పిల్లలు అందుబాటులో లేకపోయినా ఇంటికి వచ్చి సిబ్బంది పల్స్ పోలియో చుక్కలు వేస్తారని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పల్స్ పోలి యో చుక్కలు వేపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బా బు, వైద్యులు, సిబ్బంది, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, కృష్ణయ్య ,వార్డు కౌన్సిలర్ జొన్నలగడ్డ శ్రీనివాస రావు, కాంగ్రెస్ నాయకులు, ఏ ఎన్ ఎం లు, ఆశలు ఉన్నారు.

## రైతు ఆశీర్వాద సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

పలు సూచనలు చేశారు.రానున్న రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో సభకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. వర్షం వచ్చినా కార్యక్రమానికి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, నీరు నిల్వ కాకుండా అవసరమైన చర్యలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ సదుపాయాలు, వాహనాల రాకపోకల నిర్వహణ, రైతుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, ఇతర మౌళిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకుని, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యుడు రాందాసు నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా స్పందనతో నిమిషాల్లో లభించిన బాబు ఆచూకీ

(మొదటి పేజీ తరువాయి...)

తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఎక్కడ వెతికినా కనిపించకపోవడంతో క్షణాలు గంటల్లా మారా యి. ఇదే సమయంలో టీఎన్జీవోస్ టీచర్స్ కాలనీ సమీపంలో చిన్నారిని గుర్తించిన ఖమ్మం రూరల్ పోలీసులు బాలుడిని భద్రంగా తమ వద్ద ఉంచా రు. అనంతరం చిన్నారి వివరాలను వాట్సాప్ ద్వారా ప్రజలకు చేరవేస్తూ, బాలుడి కుటుంబ సభ్యులు వచ్చి తీసుకెళ్లాలని సమాచారం పంపించారు. మరోవైపు తమ బిడ్డ కోసం ఆరాటపడుతున్న తల్లిదండ్రులు కూడా చిన్నా రి ఫోటోతో పాటు ఆచూకీ తెలిసిన వారు సంప్రదించాలని సోషల్ మీడియాలో విజ్ఞప్తి చేశారు. ఈ రెండు పోస్టులు వేగంగా వ్యాపించడంతో కొద్ది నిమిషాల్లోనే కుటుంబ సభ్యుల కు సమాచారం చేరింది.చివరకు ఆందోళనతో గడిచిన క్షణాలకు ముగింపు పలుకుతూ చిన్నారి అయాన్ తల్లిదండ్రుల ఒడికి చేరాడు. కుమారుడిని మళ్లీ చూసిన ఆ క్షణంలో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ ఘటనలో సోషల్ మీడియా, రూరల్ పోలీసుల చొరవ చిన్నారి కుటుంబానికి ఆనందాన్ని తిరిగి తీసుకొచ్చింది.

# అభివృద్ధి, సంక్షేమం ప్రజా ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి...)

ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా అందించడంతో పాటు, మౌళిక వసతుల కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు నచ్చి, మెచ్చి ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల అభ్యున్నతే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి సంక్షేమ పథకం నేరుగా పేద ప్రజల గుమ్మం చేరేలా పారదర్శకంగా అమలు చేస్తున్నామని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు సుమారు రూ. 63 వేల కోట్ల మేర వడ్డీ లేని రుణాలను మంజూరు చేసి ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని తెలిపారు. మహిళల స్వయం ఉపాధి కోసం పెట్రోల్ బంకుల కేటాయింపుతో పాటు, నేలకొండపల్లి మండలంలోని మహిళా సంఘాలకు త్వరలోనే ఒక రైస్ మిల్లును మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు.



రాష్ట్రంలో తొలిసారిగా డ్వాక్రా మహిళలకు రైస్ మిల్లును అందించిన ప్రభుత్వం ఇదేనని పేర్కొంటూ, భవిష్యత్తులో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మహిళా సంఘాలకు రైస్ మిల్లులు మంజూరు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నాణ్యమైన సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహాలను అందిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే మొదటి విడత ఇళ్లను మంజూరు చేశామని, రెండో విడత కొనసాగుతోందని, అనంతరం మూడవ, నాలుగో విడతలకూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కేవలం మంజూరు పత్రాలు ఇవ్వడమే కాకుం డా, ఇంటి నిర్మాణం ఏ దశలో ఉంటే ఆ దశకు అనుగుణంగా ప్రతి సోమవారం నిధులను ఎలాంటి లంచాలకు తావులేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసంతో ఏర్పడిన ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం, మహిళల సాధికారత, రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని, గతంలో ప్రజలు సరైన తీర్పు ఇచ్చినట్లే భవిష్యత్తులో కూడా అభివృద్ధి, సంక్షేమాన్ని బలపరిచే ప్రభుత్వానికే ప్రజలు మద్దతు ఇస్తారనే పూర్తి విశ్వాసం తమకు ఉందని అన్నారు.ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి పనిని ప్రాధాన్యతగా తీసుకుని దశలవారీగా పూర్తి చేస్తామని, గ్రామీణాభివృద్ధే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పునాది అని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు, అశ్వారావుపేట, పినపాక, భద్రాచలం ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మహిళ సంఘాలకు రైస్ మిల్లులు

(మొదటి పేజీ తరువాయి...)



ఆయన మాట్లాడారు... రాష్ట్రంలోని మహిళలను కోటేశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మహిళ సంఘాల వారికి రైస్ మిల్లుల ను అందించటం ద్వారా ఆర్ధికాభివృద్ధి సాధిస్తారన్నారు. సీఎం రేవంత్రెడ్డి ఆలోచన తోనే రాష్ట్రంలోనే నేలకొండపల్లి మహిళ సంఘం కు అందించి పథకం ను ప్రారంభించేందుకు కార్యచరణ ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు అందించినట్లు పేర్కోన్నారు. స్వయం సహాయక సంఘాల వారికి రూ.63 వేల కోట్ల రుణాలను అందించామన్నా రు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షే మం దూసుకపోతుందని అన్నారు. రైతు లు పండించిన ప్రతీ గింజ తో పాటు తడిసిన గింజ ను కూడ కొనుగోలు చేయటంతో పాటు, వారంలోపే వారి ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. రైతుల కు గతంలో ఎన్నూడూ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు ను త్వరలోనే రెండో విడత, మూడు, నాలుగు విడతలుగా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి మంజూరు చేస్తామన్నారు. ఎల్నినో ప్రభావంతో రైతులు నీటి వినియోగం ను దృష్టిలో పెట్టుకుని వర్షాధార పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. అనంతరం రాజారాంపేట పంచాయతీ లో సర్పంచ్ రాయపూడి రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలను వేసి కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎమ్మేల్యేలు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ; పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావ్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు, పాకనాటి కన్నా రెడ్డి, చెరుకుపల్లి రాజేష్, మేకల వెంకటేశ్వర్లు, జెర్రిపూతల సత్యనారాయణ కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ విషయంలో అధికారుల తీరుపై అసంతృప్తి

- నాగులవంచ సర్పంచ్ నారగని రాంబాయి



**చింతకాని జూన్ 28 ప్రజాజ్యోతి :** పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనవలసిన ప్రథమ పౌరురాలు నాగులంచ గ్రామ సర్పంచి నారాగాని రాంబాయిని సిపిఎం ఆఫీస్ ప్రక్కన అంగన్వాడి కేంద్రనికి రమ్మని పిలిచి ఆమె అక్కడ ఎదురు చూస్తుండగా ప్రోగ్రామ్ ను నాగులవంచ స్థానిక హాస్పటల్ నందు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కనీసం అక్కడ ఎదురు చూస్తున్న మహిళా సర్పంచ్ ని పిలవకుండా గ్రామంలో కొద్దిమంది పెద్దలు వార్డు మెంబర్ల చేత ఎన్నిక చేయబడిన ఉప సర్పంచ్ మరియు గ్రామానికి చెందిన వారూ చేతులు మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు కనీసం కృతజ్ఞత లేకుండా అక్కడే ఎదురు చూస్తున్న బీసీ బిడ్డ ఒక మహిళ సర్పంచ్ అత్యధిక మెజార్టీతో గెలిచిన ప్రథమ పౌరాలైన నారగాని రాంబాయి కి అవమానం జరిగే విధంగా తనను పిలవకుండా అక్కడే ఉంచినందుకు నాగులవంచ గ్రామంలో ఉన్న పార్టీలకు రాజకీయాలకు అతీతంగా బీసీలందరూ చాలా తీవ్రంగా ఖండిస్తున్నారు పైగా పల్స్ పోలియో కార్యక్రమం చేసిన డాక్టర్ పై చర్య తీసుకోవాలని ఎవరైనా నిబంధన ప్రకారం ఫోటో కాల్ ప్రకారం ప్రథమ పౌరురాలు లేకుండా గ్రామస్థాయి ఈ కార్యక్రమం చేయటం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేసారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి :** చిన్నారుల నిండు జీవితానికి సంజీవిని లాంటి రెండు పోలియో చుక్కలను ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి త ప్పనిస రిగా వేయించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా 31వ వార్డులోని సబ్ సెంటర్లో నిర్వహించిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ...దేశం పోలియో నిర్మూలనలో గొప్ప విజయాన్ని సాధించినప్పటికీ అప్రమత్తతను కొనసాగించడం అవసరమన్నారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు తీసుకోకుండా మిగిలిపోకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. గ్రామంలోని ప్రతి ఇంటికి అవగాహన కల్పించి అర్హులైన చిన్నారులందరికీ పోలియో చుక్కలు అందేలా వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యమే కుటుంబానికి, సమాజానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఏవో శ్రీధర్ రెడ్డి, 32 వ వార్డు సిపిఐ కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, ఎదులాపురం మున్సిపాలిటీ సిపిఎం కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, ఏఎన్ఎం అనురాధ, ఆశాలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వందనం గ్రామంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు

**చింతకాని జూన్ 28 ప్రజాజ్యోతి :** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చింతకాని మండలంలోని వందనం గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు ప్రారంభించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్



ఆవుల నాగేశ్వరరావు మాట్లాడుతూ," పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి తల్లిదండ్రి భాగస్వామి కావాలి. ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయవచ్చు.ఒక్క చిన్నారిని కూడా ఈ కార్యక్రమానికి దూరంగా ఉంచకుండా అందరూ బాధ్యతగా వ్యవహరించాలి" అని సూచించారు.కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నం చిన్న శంకర్రావు,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎస్.కే.మోయిన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉద్దండ, వార్డు సభ్యులు లకావత్ సత్య నారాయణ, ఆశా కార్యకర్తలు,వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.పోలియో నిర్మూలన లక్ష్యాన్ని సాధించడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అర్హులైన చిన్నారులకు పోలియో చుక్కలు అందించేలా ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా కొనసాగడంతో గ్రామ ప్రజలు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమానికి తమ సంపూర్ణ సహకారాన్ని అందించారు.

## రెండు చుక్కలతో వికలాంగత్వానికిచెక్

- కౌన్సిలర్ దోర్నాల శిరీష-వెంకటరవి



**మధిర ప్రజా జ్యోతి** మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ దోర్నాల శిరీష-వెంకటరవి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు ఈ సందర్భంగా కౌన్సిలర్ దోర్నాల శిరీష వెంకట రవి మాట్లాడుతూ, "చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకం. ప్రతి తల్లిదండ్రి ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలి. రెండు చుక్కలతో చిన్నారులను జీవితాంతం వికలాంగత్వం నుంచి కాపాడవచ్చు. ఆరోగ్యవంతమైన భావితరాల కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి" అని అన్నారు.వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు సర్పంచ్ రేవతి




**సత్తుపల్లి జూన్29(ప్రజా జ్యోతి)**నిండు జీవితానికి పోలియో చుక్కలు చాలా అవసరమైనవని గంగారం సర్పంచ్ కాకర్ల రేవతి అన్నారు. ఆదివారం ఆమె పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో, ఎస్సీ హాస్టల్లో పల్స్ పోలియో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0-5 సంవత్సరం లోపు పిల్లలకు ఖచ్చితంగా రెండు పోలియో చుక్కలు వేయాలని, దీని ద్వారా వారి జీవితానికి పోలియో రాకుండా ఉంటుందని అందరికీ వివరించారు. అనివార్య కారణాల వల్ల ఎవరైనా ఊరు వెళితే, మెడికల్ సిబ్బంది ఇంటికి వచ్చి పోలియో చుక్కలు వేస్తారని అందరికీ అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది,మధుబాబు యూత్ సభ్యులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు జయంతి వేడుకలను



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** భారతరత్న, మాజీ ప్రధానమంత్రి పాములపర్తి వెంకట నరసింహారావు గారి జయంతి సందర్భంగా ఆదివారం ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పాల్గొని పీవీ నరసింహారావు సేవలను కొనియాడారు..ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకట నరసయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు యన్నం పిచ్చిరెడ్డి, గూడేటి బాబురావు, యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ, మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ శీలం వెంకట రామిరెడ్డి, దేవరకొండ సుధాకర్, మండల నాయకులు దేవరకొండ వెంకట రత్నం, దేవరకొండ అనీల్ కుమార్, గూడేటి మోహన్ రావు, వేమిరెడ్డి సంజీవ రెడ్డి, వేమిరెడ్డి వెంకట రెడ్డి అలవాత్ దేవా తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## పోలియో నివారణకు పల్స్ పోలియో డ్రగ్ పంపిణి

**వైరా జూన్ 28 ప్రజా జ్యోతి** వైరా మండల పరిధిలోని ముసలమడుగు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల మందుని చిన్నారులకు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ తడకమళ్ళ నాగార్జున ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పోలియో నివారణ కోసం ప్రతి ఏట పల్స్ పోలియోను ప్రవేశ పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని చిన్నారుల తల్లిదండ్రులు వారి పిల్లలకు వేయించి పోలియో వ్యాధులు రాకుండా కాపాడుకోవాలని సూచించారు. తప్పనిసరిగా ఐదేళ్ల లోపు పిల్లలందరూ వినియోగించుకోవాలని తెలిపారు. అంగన్వాడి టీచర్ ద్వారా గత వారం నుండి,గ్రామంలోని ప్రజలందరికీ అవగాహన కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ తో పాటు, ఏఎన్ఎం నర్సులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత



**మధిర ప్రజా జ్యోతి** రేపటి సమాజ నిర్మాతలు నేటి బాలలే,అటువంటి చిన్నారుల బంగారు భవిష్యత్తుకు భరోసా కల్పించడం మనందరి బాధ్యత అని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత పిలుపునిచ్చారు.ఆదివారం మధిర మున్సిపాలిటీ పరిధి ఇల్లిందలపాడులో పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రపంచ దేశాలన్నీ పోలియో రహిత సమాజం కోసం కృషి చేస్తున్నాయి. మన దేశంలో కూడా ఈ లక్ష్యాన్ని వంద శాతం సాధించేందుకు ప్రభుత్వం పకడ్బందీగా పల్స్ పోలియో కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా 0 నుండి 5 ఏళ్ల లోపు వయస్సు గల ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి అన్నారు.ఏ ఒక్క బిడ్డ కూడా చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకూడదు,పట్టణంలోని ప్రతి గడపకూ మన సిబ్బంది చేరుతున్నారు.తల్లిదండ్రులు తమ బిడ్డకు గతంలో చుక్కలు వేయించినప్పటికీ, ఈసారి కూడా తప్పనిసరిగా కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలి అన్నారు.శారీరక,మానసిక దృఢత్వం ఉన్న బాలలే రేపటి ఉత్తమ పౌరులుగా ఎదుగుతారు. పోలియో వంటి వ్యాధులు దరిచేరకుండా చూడటం ద్వారా మనం వారికి ఆరోగ్యకరమైన భవిష్యత్తును బహుమతిగా ఇవ్వవచ్చు అని తెలిపారు.పల్స్ పోలియో కార్యక్రమం కేవలం ఆరోగ్య శాఖ బాధ్యత మాత్రమే కాదు,ఇది ఒక సామాజిక బాధ్యత.ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వార్డు కౌన్సిలర్లు మరియు ప్రజలందరూ సమన్వయంతో పనిచేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామినేని రామనాథం,సూర్యదేవర కోటేశ్వరరావు, కౌన్సిలర్ బెజ్జం రాజు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

- మంగాపురం సర్పంచ్ అశోక రాణి.
- పలు వార్డుల్లో పల్స్ పోలియో కార్యక్రమం
- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన మత్స్యశాఖ పరిశ్రమ క సంఘం ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ.





**నేలకొండపల్లి, జూన్ 28 ప్రజా జ్యోతి:**పోలియో మహమ్మారి బారిన పడకుండా చిన్నారులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా పోలియో చుక్కలు వేయించేలా చూడాలని మంగాపురం సర్పంచ్ అశోక రాణి అన్నారు.ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో మరియు ప్రాథమిక పాఠశాలలో దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశం పోలియో రహితంగా ఉండాలంటే ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందాలని, తల్లిదండ్రులు ఈ విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ పరిశ్రమ క సంఘం ఉపాధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి అంగన్‌వాడీ సిబ్బంది, ఎం పి హెచ్ ఎ పద్మావతి, ఆశా వర్కర్లు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు..

## సీఎం సభను విజయవంతం చేయండి ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జూన్29(ప్రజా జ్యోతి)** ఈనెల 30వ తారీఖున జరిగే సీఎం రేవంత్ రెడ్డి మీటింగ్ విజయవంతం చేయాలని,సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి చింతకాని మండలం, జగన్నాధపురం లో జరిగే సీఎం సభ ప్రాంగణాన్ని ఆదివారం పరిశీలించారు. ఉమ్మడి జిల్లా ల నుంచి అత్యధిక జన సందోహంతో సీఎం సభను విజయవంతం చేయాలని కోరారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, కాంగ్రెస్ నాయకులు,అభిమానులు ఉన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పి వి నరసింహారావు జయంతి వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ పి వి నరసింహారావు 105 వ జయంతిని పురస్కరించుకొని ముందుగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినైనది.అనంతరం కేక్ కట్ మిఠాయులు పంచినారు.శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వర రావు, జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు మాట్లాడుతూ పి వి నరసింహారావు బహుభాషా కోవిదుల అని,ప్రధాని పదవిని అధిష్టించిన మొదటి దక్షిణాదిత్యులు, ఒకే ఒక్క తెలుగు వాడని,భారత ఆర్థికవ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి,కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకొన్న వ్యక్తి అని అదే విధంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తికాలం నడిపిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు,జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు కిలారు అనిల్ కుమార్,తూములూరి లక్ష్మీ నరసింహారావు,మూడుముంతల గంగరాజు యాదవ్, కొట్టే రాజశేఖర్, పాటి నర్సయ్య,మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు,దుద్దుకూరు వేంకటేశ్వరరావు, కె కె సి అధ్యక్షులు విప్లవ కుమార్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్,నూకారపు వెంకటేశ్వర్లు,బండి నాగేశ్వరరావు,సంపటం నరసింహారావు,కాశీని శ్రీనివాస్,నారపోగు సుదర్శన్,రమణ,ప్రతిభారెడ్డి,లక్ష్మీ,అన్నపూర్ణ,నల్లమోతు రవి కుమార్,మాధవరావు, ఫరీద్ ఖాద్రి, ఫజల్,యశ్వంత్, కుక్కల రామకృష్ణ, పగిడిముక్కల విజయ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ గ్రామ సీనియర్ నాయకులు ఆవుల వెంకయ్య కు ఘన నివాళులు

**చింతకాని జూన్ 28ప్రజాజ్యోతి :** మండలం బస్వాపురం గ్రామంలో సిపిఐ గ్రామ సినీయర్ నాయకులు ఆవుల వెంకయ్య దశ దినఖర్మ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీందరబాబు పావులూరి మల్లికార్జునరావు కూచిపూడి రవి సిపిఐ జిల్లా సమితి సభ్యులు రసాల మెహనరావు సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు సిపిఐ మండల సహాయ కార్యదర్శి మార్గం శ్రీను రైతు సంఘం మండల కార్యదర్శి దొబ్బల వెంగళరావు గ్రామ సర్పంచ్ ఆవుల నర్సింహారావు గ్రామ ఉప సర్పంచ్ చంద్రకాని నర్సింహారావు గ్రామ నాయకులు బొడ్డు కొండలరావు మోహనరావు గ్రామ సిపిఐ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద సభ కాదు రైతులకు క్షమాపణ సభ పెట్టాలి

- **రేవంత్ సర్కార్ రైతులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడంలో విఫలమైంది**
- **మిగిలిన రైతు భరోసా పంట కొనుగోలు బకాయిలను వెంటనే విడుదల చేయాలి**
- **బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గం ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్ డిమాండ్**



**చింతకాని, జూన్ 28 ప్రజాజ్యోతి :** మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం నామారం-మత్కేపల్లి రెవెన్యూ పరిధిలో ఈ నెల 30న నిర్వహించనున్న సీఎం రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి,రైతులకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.

**››› మూడు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టారు....**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు సార్లు రైతు భరోసా పేరుతో సభలు నిర్వహించి రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రతి రైతుకు సంపూర్ణంగా రైతు భరోసా అందిందని చెప్పే ధైర్యం సీఎం గానీ, మంత్రులకు గానీ లేదన్నారు. ఒక గ్రామంలో అయినా ప్రతి రైతుకు పూర్తి స్థాయిలో రైతు భరోసా అందిందని ఎవరైనా నిరూపిస్తే వారిని అభినందిస్తామని సవాల్ విసిరారు.

**››› వరంగల్ రైతు డిక్లరేషన్ అమలెక్కడ?**

రాహుల్ గాంధీ సమక్షంలో ప్రకటించిన వరంగల్ రైతు డిక్లరేషన్‌లోని హామీల్లో ఏ ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా,కౌలు రైతులకు సాయం,రూ.2 లక్షల రుణమాఫీ వంటి హామీలు ఇప్పటికీ నెరవేరలేదన్నారు.50 రోజులు గడిచినా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు పంట కొనుగోలు చేసిన తర్వాత 50 రోజులు గడిచినా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని ఆరోపించారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు చేశామని ప్రభుత్వం చెప్పడం అవాస్తవమని, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రతి గింజను కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో సకాలంలో డబ్బులు జమ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

**››› రైతులు ఎందుకు ఆశీర్వదించాలి?**

రైతు భరోసా,రైతు బీమా,పంట కొనుగోలు బకాయిలు,కౌలు రైతుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించని ప్రభుత్వాన్ని రైతులు ఎందుకు ఆశీర్వదించాలని ప్రశ్నించారు. రైతు ఆశీర్వాద సభ పేరుతో సభ పెట్టడం కంటే రైతులకు క్షమాపణ సభ నిర్వహించడం సమంజసమని వ్యాఖ్యానించారు.

**››› కేసీఆర్ పాలనలో రైతులకు భరోసా....**

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రతి సీజన్ ప్రారంభానికి ముందే రైతు బంధు అందేదని, రైతు బీమా 15 రోజుల్లో బాధిత కుటుంబాల ఖాతాల్లో జమ అయ్యేదని గుర్తు చేశారు. యూరియా కోసం రైతులు దుకాణాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

**››› ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు....**

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై రాజద్రోహం కేసు నమోదు చేయడం,బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు కల్పించిన భద్రతను తగ్గించడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు.

**››› ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ భద్రత పునరుద్ధరించాలి...**

నక్సలైట్ ప్రాంతాల్లో సేవలందించిన మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు గతంలో ఉన్న భద్రతను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కులు, నాయకుల హక్కులను హరించే చర్యలు సరికావని హెచ్చరించారు.

**››› రైతు బకాయిలన్నీ వెంటనే చెల్లించాలి....**

ఈ నెల 30న జరిగే సభకు ముందే రైతుల పంట కొనుగోలు బకాయిలు, రైతు భరోసా, రైతు బీమా పెండింగ్ మొత్తాలను విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతే రైతు ఆశీర్వాద సభ నిర్వహించే నైతిక హక్కు ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి సభ్యులు జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ మంకెన రమేష్ పార్టీ మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు మాజీ ఎంపీపీ పొనుగోటి రత్నాకర్ గడ్డం శ్రీను అప్పారావు షబ్బీర్ లాయర్ బాబు జావేద్ కోలేటి రాధా టీ కొండల రావు ఎక్స్ సర్పంచ్ సామినేని అప్పారావు ఎక్స్ సర్పంచ్ ఆలస్యం నాగయ్య తిరుమలాపురం బిఆర్ఎస్ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు,షేక్ మీరా సాహెబ్ కోపూరి నవీన్, దర్శ బాల కృష్ణ నాదెండ్ల వెంకటేష్ నరేష్ సురేష్ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## SIR పేరుతో ఓట్ల దొంగలింపును అడ్డుకోండి

- **సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు**
- **దేశం కోసం త్యాగాలు చేసింది కమ్యూనిస్టులు**
- **సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పి.సోమయ్య**
- **సిపిఎం పాలేరు డివిజన్ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు**







**నేలకొండపల్లి, జూన్ 28 ప్రజా జ్యోతి:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) పేరుతో దేశంలో ఓట్ల దొంగతనం జరుగుతుందని, దాన్ని అడ్డుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మున్నా నాగేశ్వరరావు కార్యకర్తలకు,నాయకులకు పిలుపునిచ్చారు. స్థానిక శ్రీకర ఫంక్షన్ హాల్లో సిపిఎం పార్టీ పాలేరు డివిజన్ స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల ప్రారంభ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నున్న నాగేశ్వరరావు క్లాసులను ప్రారంభిస్తూ మాట్లాడుతూ,సామ్రాజ్యం వాద దేశాలు తమ స్వార్థం కోసం యుద్ధాలు చేస్తూ ప్రపంచవ్యాప్తంగా ధరల పెరుగుదలకు కారణం అవుతున్నాయని ఆయన అన్నారు. యుద్ధాల వలన అందరికీ నష్టమని శాంతి కావాలని ఆయన అన్నారు. దేశంలో మతోన్మాద రాజకీయాలు ప్రజల మధ్య చీలికలు పెడుతున్నాయని, వాటికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయుటలో రాష్ట్రప్రభుత్వ విఫలం చెందిందని, సంక్షేమ పథకాలు అర్హుల అందరికీ అందే వరకు గ్రామాల్లో పోరాటాల నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మార్క్సిస్ట్ మూల సూత్రాలు భారతదేశానికి అన్వయింపు అనే రెండవ క్లాసును పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పి.సోమయ్య గారు బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రం కోసం ప్రాణాలర్పించిన వారు కమ్యూనిస్టులు ముందు వరుసలో ఉన్నారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిన దగ్గర్నుంచి అనేక నిర్బంధాలు ఎదుర్కొని ప్రజల కోసం పనిచేస్తుందని ఆయన అన్నారు. ప్రజల కోసం నిస్వార్థంగా త్యాగాలు చేసింది సిపిఎం పార్టీ అని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి బండి. రమేష్ మాట్లాడుతూ ఈ క్లాసులు మూడు రోజుల పాటు జరుగుతాయని, ఈ క్లాసులకు డివిజన్ వ్యాప్తంగా మొదటిరోజు 250 మంది హాజరైననని, ఇంకా రెండు రోజులపాటు ఈ క్లాసులు నిర్వహించబడతాయని అని తెలియజేశారు. ఈ మూడు రోజుల క్లాసులకు ప్రిన్సిపల్ గా గుడవర్తి నాగేశ్వరరావు వ్యవహరిస్తున్నారు. ఈ క్లాసులో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్, షేక్ బషీరుద్దీన్, ఊరడ సుదర్శన్ రెడ్డి, కొమ్ము శ్రీను, మల్లెల సంవంతరావు, మండల కార్యదర్శులు kv రెడ్డి,తోటకూర రాజు, వడ్లమూడి నాగేశ్వరరావు, పార్టీ డివిజన్ నాయకులు పెండ్యాల సుమతి, బెల్లం లక్ష్మి , వేకినాటి మంగతాయారు,పగిడి కత్తుల నాగేశ్వరరావు రచ్చ నరసింహారావు, శిలం గురుమూర్తి బిక్కసాని గంగాధర్, దాసరి మహేందర్,తుళ్లూరు నాగేశ్వరరావు,అంగీరేకుల నరసయ్య, పెరుమలపల్లి మోహన్ రావు,ప్రతాపనేని వెంకటేశ్వర్లు, భూక్య నాగేశ్వరరావు, నందిగామ కృష్ణ, సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు నాయకులుతో పాటుగా మరో 250 మంది పాల్గొన్నారు..

# కాటేపల్లికి దక్కిన అరుదైన గౌరవం

**ఏ బి ఏ పి తెలంగాణ రాష్ట్ర జోనల్ సెక్రటరీగా కాటేపల్లి రజనీకాంత్ కి చోటు**




**కల్లూరు, జూన్ 28 : ప్రజా జ్యోతి** అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం నిర్మల్ జిల్లా బాసర లో నివడ్డేపల్లి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం ఉదయం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్ అధ్యక్షత వహించారు. రెండవ సారిగా టీవీ పొలం రాజు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది . అనంతరం ఆయన మాట్లాడుతూ , ఏ బీ ఏ పి ఆధ్వర్యంలో శబరిమల నారాయణ తోడు లో ఏర్పాటు చేసిన అన్నదాన మందిరం గురించి క్షుణ్ణంగా వివరించారు. రాష్ట్ర కార్యదర్శి దుశెట్టి భాస్కర్ కార్యదర్శి నివేదిక సమర్పించారు. కేరళ, తమిళ నాడు, ఆంధ్రప్రదేశ్ నుంచి విచ్చేసిన గురు స్వాములు ప్రసంగించారు.అధ్యక్షులు పుల్లంరాజు మాట్లాడుతూ, సంస్థ ఆధ్వర్యం లో వివిధ జిల్లాల్లో ఉత్తరా నక్షత్రం రోజున స్వామి పేరుతో వివిధ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం జాతీయ అధ్యక్షులు కె అయ్యప్పదాస్ ఎన్నికల అధికారిగా, రాచరమేష్ ఏ బి ఏ పి పరిమనెంట్ ట్రస్టీ పరిశీలకులుగా ఉంది 2026-28 సంవత్సరాల ద్వివార్షిక ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో డా, తోకచిచ్చు వెంకట పుల్లంరాజు ఏకగ్రీవంగా రెండవ సారి ఎన్నికయ్యారు. అదేవిధంగా స్టేట్ కమిటీ లోకి కాటేపల్లి రజనీకాంత్ ని జోనల్ సెక్రటరీగా ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ కార్యదర్శి బెల్లపు హరి ప్రసాద్, జాతీయ ఉపాధ్యక్షులు బేతి తిరుమల రావు, కార్యదర్శి జి శేఖర్ ,మల్లాది బసవయ్య, ఆళ్ల వెంకటేశ్వర రావు, తెలంగాణ లోని అన్నిజిల్లాల ప్రతినిధులు హాజరయ్యారు.

# రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయండి: ఎంపీడీవో బి పద్మ



**కారేపల్లి ,జూన్ 28, ప్రజా జ్యోతి:** ఈ నెల 30వ తారీఖు మంగళవారం చింతకాని మండలంలో జరుగు రైతు ఆశీర్వాద బహిరంగ సభను విజయవంతం చేయాలని సింగరేణి ఎంపీడీవో బి. పద్మ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని గాదెపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని ఒడ్డుగూడెం గాదెపాడు గ్రామంలో ఆదివారం ఎంపీడీవో బి. పద్మ , డ్వాక్రా మహిళ సమాఖ్య సిసి జయపాల్ , వివోఏ గిరి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి మహిళలకి బొట్టు పెట్టి 30వ తారీకు సభకి హాజరు కావలసిందిగా డ్వాక్రా మహిళలను కోరారు.వైరా డివిజన్ వ్యవసాయ శాఖ ఏడి కరుణశ్రీ,సింగరేణి మండల ఏవో బట్టు అశోక్, ఏ ఈ ఓ లు ఈ నెల 29వ తారీకు సోమవారం రైతు విత్తనమేల కార్యక్రమానికి వెళ్లవలసిందిగా రైతులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టాల్ లో అధిక దిగుబడి నిచ్చే వంగడాలు ఆధునిక పద్ధతిలో వ్యవసాయం యాంత్రికరణ వివిధ పరికరాలని ఆ యొక్క స్టాల్ లో ప్రదర్శించడం జరుగుతుంది రైతులు ఈ స్టాలన్ని సందర్శించి వ్యవసాయం ఆధునిక పద్ధతిలో చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్, గ్రామ పెద్దలు ,రైతులు, మహిళలు ,జిపిఓ, తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళపై దాడి

- వేంసూర్ మండలం అమ్మపాలెం జరిగిన సంఘటన
- పది రోజులు గడిచిన చర్యలు శూన్యం పట్టించుకోని అధికార యంత్రాంగం.



**వేంసూరు జూన్ 28 ప్రజాజ్యోతి** సరిహద్దు గొడవల నేపథ్యంలో మహిళపై ఓ వ్యక్తి కర్రతో దాడి చేయడంతో దళిత మహిళ కాలు విరగడంతో మంచానికే పరిమితమైన సంఘటన మండల పరిధిలోని అమ్మపాలెం గ్రామపంచాయతీలో ఈ నెల 16వ తేదీన జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఈ నెల 16వ తేదీ సాయంత్రం ఇంటి నిర్మాణం అనంతరం మిగిలిన చిప్స్ రాళ్లను తన ఇంటి ముందు రోడ్డుపై పదాలు వేసి పోగు చేస్తుండగా పక్కింటికి చెందిన పుచ్చా రమేష్ తల్లి పుచ్చ సుశీల ఇద్దరు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ వివాదం కాస్త ఘర్షణకు దారి తీసింది. వెంకట నరసమ్మపై కర్రతోదాడి జరిగినట్లు కుటుంబ సభ్యులు మీడియాకుతెలిపారు. ఈ ఘటనలో ఆమెపై కర్రతో దాడి చేయగా కాలు వి రిగిందని తెలిపారు ఈ ఘటన అనంతరం బాధితురాలు కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు కుటుంబ సభ్యులు మీడియా ముందు ఆరోపించారు ఎంఎస్పి జిల్లా నాయకులు. మరి కొందరు ఈ విషయంపై మాట్లాడుతూ ఈ సంఘటన జరిగి పది రోజులఉతు కుతున్న ప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ ఖండించారు.

# పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించిన కౌన్సిలర్ కందుకూరి శేషమ్మ



**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి:** ఏదులాపురం మున్సిపాలిటీ 9వ వార్డు పరిధిలోని చిన్న వెంకటగిరి అంగన్వాడి స్కూల్ మరియు ఎస్సీ-బీసీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని 9వ వార్డు కౌన్సిలర్ కందుకూరి శేషమ్మ వెంకటనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కౌన్సిలర్ మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, చిన్నారుల తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

# మంత్రి పొంగులేటిని సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**చింతకాని, జూన్ 28, ప్రజాజ్యోతి :** చింతకాని మండలంలోని మత్కేపల్లి క్రాస్‌రోడ్ వద్ద నిర్వహించనున్న ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సీఎం సభ విజయవంతం కావడానికి చేపట్టిన ఏర్పాట్లపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద బహిరంగ సభను జయప్రదం చేయండి

- సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొబ్బిళ్ళపాటి బాబురావు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఈనెల 30వ తేదీన చింతకాని మండలం మత్కేపల్లి గ్రామంలో జరగనున్న రైతు ఆశీర్వాద భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిళ్ళపాటి బాబురావు పిలుపునిచ్చారు ఆదివారం ఒక ప్రకటన లో ఆయన మాట్లాడుతూ తొలిసారిగా మధిర నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పాల్గొనే ఈ బహిరంగ సభ లో స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్యఅతిథిగా హాజరైన ఈ బహిరంగ సభ ద్వారా రైతాంగ సంక్షేమం కోసం 9000 కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అదే వేదిక ద్వారా మరెన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రకటించే సందర్భంలో మండలం లో రైతులు, మహిళలు, యువత కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

# పోలియో నివారణే ప్రభుత్వ లక్ష్యం

- డాక్టర్ మోత్య, సురేష్



**కారేపల్లి ,జూన్ 28, ప్రజాజ్యోతి:** పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా ఆదివారం సింగరేణి మండల పరిధిలోని బల్లునగరం గ్రామంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో బూత్‌ను ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మోత్య 0-5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బి. సురేష్, సూపర్వైజర్ నరసింహారావు , ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయవంతంగా జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం

- పోలియో రహిత భారతదేశమే దీని లక్ష్యం



**వేంసూర్ జూన్ 28 ప్రజాజ్యోతి** పోలియో రహిత భారతవాన్ని లక్ష్యంగా ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం విజయవంతంగా ముగిసింది దీని కోసం అధికారులు చాలా కష్టపడ్డారు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఈ పనిని పూర్తి చేశారు మరి ముఖ్యంగా అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొని చిన్న పిల్లలకు దగ్గరుండి పోలియో చుక్కలు వేయించారు అప్పుడే పుట్టిన పిల్లల నుండి అయిదు సంవత్సరాలు పిల్లలు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు అంగన్వాడి కేంద్రాలు గ్రామపంచాయతీలు స్కూలు ఇలా ప్రతి చోటు కూడా ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది మరియు మండలంలో అన్ని పంచాయతీలు అన్ని గ్రామాల్లో కూడా పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో చాలా కష్టపడి పనిచేసినటువంటి అంగన్వాడి కార్యకర్తలు ఆశ కార్యకర్తలు మరియు ఏఎన్ఎం మొదలైన వారికీ వైద్యాధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు

# చెన్నూరు గ్రామంలో పల్స్ పోలియో విజయవంతం

- చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు



**కల్లూరు, జూన్ 28 : ప్రజా జ్యోతి** మండల పరిధి చెన్నూరు గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నిండు జీవితానికి 2 చుక్కలు అని ఈ 2 పోలియో చుక్కలు వేయడం వలన చిన్నారులకు ఎటువంటి అంగవైకల్యం ఉండదని వారి జీవితం ఆనందంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ యన్ యం, ఆశాలు అంగన్వాడీలు చిన్నారుల తల్లి దండ్రులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయలక్ష్మి కి ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు, జూన్ 28, ప్రజాజ్యోతి** కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి వెంకయ్య సతీమణి పసుమర్తి విజయలక్ష్మిని సత్తుపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదివారం పరామర్శించారు. విజయలక్ష్మి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న సండ్ర త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు చెన్నూరు గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రహరీగోడ నిర్మాణానికి శంకుస్థాపన



**కారేపల్లి, జూన్ 28,: ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చుట్టూ ఏర్పాటు చేయనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఆదివారం సర్పంచ్ ఇస్లావత్ రాజు శంకుస్థాపన చేశారు. 10 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఈ ప్రహరీ గోడ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు బొగ్గారపు ముఖర్జీ, చిన్న నాయక్, సుజాత, తాత ఉపేందర్ రావు, గ్రామస్తులు సూరపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, వల్లభనేని ప్రభాకర్ రావు, వెంకట్, బొల్లు శ్రీను, కొత్త భద్రయ్య, పంచాయతీ సిబ్బంది హుస్సేన్, జాను తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ నుండి ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు

- రాష్ట్ర సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును తనిఖీ చేసిన రూరల్ ఏసీపీ



**ముదిగొండ జూన్ 28 (ప్రజాజ్యోతి)** ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పోలీస్ స్టేషన్ అధికారులకు ఆదేశించారు. ముదిగొండ మండలం రాష్ట్ర సరిహద్దులోని మల్లాపురం క్రాస్ రోడ్డు గల చెక్ పోస్ట్ ను ముదిగొండ సిఐ మురళి తో కలిసి రూరల్ ఏసీపీ తనిఖీ చేశారు. ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు సరిహద్దు పోలీస్ స్టేషన్ల పోలీస్ అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని, సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టుల ద్వారా పూర్తి స్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అక్రమంగా తరలిస్తున్న లారీలను సీజ్ చేయాలని ఆదేశించారు. రవాణాకు అవకాశం ఉన్న అన్ని మార్గాలలో చెక్ పోస్టుల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారులంతా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. ఖమ్మం రూరల్ పరిధిలో ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్ పోస్టులలో పోలీస్ సిబ్బంది మూడు షిఫ్టులలో 24 గంటలు పనిచేస్తాయని పేర్కొన్నారు.

# తిర్లాపురం గ్రామంలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ



**చింతకాని జూన్ 28 ప్రజాజ్యోతి :** మండలం పరిధిలోని తిర్లాపురం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో జూన్ 28న ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీ చాపలమడుగు వీరబాబు ప్రారంభించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా ఆరోగ్య శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు,గ్రామ ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయాలని ఆయన సూచించారు.పిల్లల ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబుఅంగన్‌వాడీ టీచర్ నాగ సీతారత్నం,ఆశా వర్కర్లు చాపల మడుగు రాణి,ఆరోగ్య శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,తల్లిదండ్రులు, గ్రామపంచాయతీ సిబ్బంది,పాల్గొన్నారు.

# జడ్డి గోపీనాథ్, సబీన్ దంపతులను ఆశీర్వదించిన జర్నలిస్టులు



**సత్తుపల్లి జూన్ 28 (ప్రజాజ్యోతి)** సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ లంక డేవిడ్ (లేటు )లక్ష్మి దంపతుల ద్వితీయ కుమారుడు జడ్డి లంక గోపీనాథ్, సబీన్ కమ్మార్ దంపతులు ఆదివారం ఘనంగా వివాహ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమం పట్టణంలోని జై కన్వెన్షన్ లో జరగగా, ఆ నూతన దంపతులను సీనియర్ జర్నలిస్టులు బండారు ఉమామహేశ్వర రావు, పురేటి శ్రీనివాసరావు ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు పిల్లాపాపలతో చల్లగా ఉండాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోలీస్ ఉద్యోగాలకు ఏజ్ లిమిట్ పెంచాలి

- బీఎస్పీ మండల అధ్యక్షుడు బంక వీరభద్ర మహారాజ్ డిమాండ్



**ముదిగొండ, జూన్ 28 (ప్రజాజ్యోతి)** తెలంగాణలో పోలీస్ కొలువు సాధించాలనే నిరుద్యోగుల కలలను వయోపరిమితి పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం చిన్నాభిన్నం చేస్తోందని బిఎస్పీ ముదిగొండ మండల అధ్యక్షులు బంక వీరభద్ర మహారాజ్ అన్నారు. ఏజ్ లిమిట్ 36 ఏండ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. మీడియాతో ఆయన మాట్లాడారు. అధికారంలోకి రాకముందు జీవో 46ను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు పట్టించుకోకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటోందని మండిపడ్డారు. ఒకే పరీక్ష రాసిన అభ్యర్థులకు వేర్వేరు కటాఫ్ లు ఉండటం ఏంటని ప్రశ్నించారు. హైదరాబాద్ కమిషనరేట్లకు ఎక్కువ పోస్టులు కేటాయించడంతో గ్రామీణ జిల్లాల అభ్యర్థులకు 120, 130 మార్కులు వచ్చినా ఉద్యోగాలు రాలేదని ఆరోపించారు. తెలంగాణ లో వెనుకబడిన జిల్లాల యువత కష్టపడి చదివినా అవకాశాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర అవసరాలకు 5 వేల కానిస్టేబుల్ పోస్టులు సరిపోవని, 20 వేల పోస్టులతో నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే చొరవతో ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు



**కారేపల్లి, జూన్ 28, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చొరవతో లోవోల్టేజ్ సమస్య పరిష్కారం అయింది. మాదారం గ్రామపంచాయతీలో లోవోల్టేజ్ సమస్యను సర్పంచ్ అజ్మీర ఉమానరేష్ ఇటీవల అభివృద్ధి పనులు ప్రారంభించటానికి వచ్చిన ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గ్రామపంచాయతి కి 4 ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయించారు. వాటిని ఆదివారం మాదారం గ్రామంలో డిఈ రమేష్ కుమార్ ,ఏడిఈ యాసీన్,ఏఈ వెంకన్నల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేసి లోవోల్టేజీ సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే, విద్యుత్ శాఖ అధికారులకు సర్పంచ్, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామ పెద్దలు బాగం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు

# నిండు జీవితానికి రెండు చుక్కలు...

- పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న భూక్యా సురేష్ నాయక్...



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో, ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలోని అవేర్ హాస్పిటల్‌లో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా భూక్యా సురేష్‌నాయక్ మాట్లాడుతూ, "నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, తమ సమీపంలోని పోలియో కేంద్రాలకు పిల్లలను తీసుకువెళ్లి చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది..

# అన్నదాతలకు అండగా 'ప్రజా ప్రభుత్వం

- ఈనెల 30న చింతకానిలో సీఎం రేవంత్‌రెడ్డి 'రైతు ఆశీర్వాద సభ
- భారీ వర్షాలొచ్చినా సభ విజయవంతం కావడం ఖాయం
- ఏర్పాట్ల పరిశీలన అనంతరం మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**చింతకాని జూన్ 28ప్రజాజ్యోతి :** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సాహసోపేత నిర్ణయాలతో అన్నదాతలకు కొండంత అండగా నిలుస్తోందని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో ఈనెల 30వ తేదీ మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న 'రైతు ఆశీర్వాద సభ' ఏర్పాట్లను ఆదివారం ఆయన ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల భారీ బలగంతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ స్థలాలను అంగుళం అంగుళం వీక్షించి, వాతావరణ మార్పులను తట్టుకునేలా జర్మన్ హ్యాంగర్లతో అద్భుతమైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

**››› వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి పైసలు...**

అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో భారీ వర్షాల సూచనలు ఉన్నప్పటికీ, ఏ విపత్తు ఎదురైనా ఈ సభ అనుకున్న దానికంటే డబుల్, త్రిబుల్ సక్సెస్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గత రెండున్నరేళ్లుగా ఈ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటను అక్షరాలా నిలబెట్టుకుంటూ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో క్యాబినెట్ సాహసోపేత నిర్ణయం తీసుకుని, వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం మానవీయ కోణంలో కొనుగోలు చేసిందని గుర్తుచేశారు. కేవలం కొనడమే కాకుండా, కొన్ని వారం రోజుల లోపలే రైతుల అకౌంట్లలో పైసలు వేసిన నిఖార్సైన రైతు పక్షపాత ప్రభుత్వం ఇది అని కొనియాడారు.

**››› - రైతు ద్రోహులే నేడు కపట ప్రేమికులు!**

గత పదేళ్ల పాలకుల తీరుపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. కేంద్ర, రాష్ట్రాల్లో గతంలో అధికారంలో ఉన్నవాళ్లు నేడు ఈ ప్రభుత్వంపై అనవసరంగా అవాకులు, చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. ప్రజలు తమ వైపు చూడటం లేదనే తీవ్ర ఫ్రస్ట్రేషన్‌లోనే వాళ్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. "ఇదే ఖమ్మం పట్టణంలో గతంలో వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు, రైతుల కష్టాలు పట్టించుకోకుండా, నడిరోడ్డుపై అన్నదాతలకు సంకెళ్లు వేసి జైలుకు పంపించిన దుర్మార్గాన్ని ఈ జిల్లా ప్రజలు ఎన్నటికీ మరవరు. నాడు రైతులను విస్మరించి, హింసించిన వాళ్లే.. నేడు మొసలి కన్నీరు కారుస్తూ కపట ప్రేమ ఒలకబోస్తున్నారు. ఈ రాజకీయ డ్రామాలను రైతులందరూ గమనిస్తూనే ఉన్నారు" అని హెచ్చరించారు. జిల్లా సీనియర్ నేత, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యేలందరినీ కలుపుకుని ఈ సభను ఒక చారిత్రాత్మక విజయంగా మలుస్తామన్నారు.

**››› ఇందిరమ్మ రాజ్యంలో రికార్డు స్థాయి ప్రగతి**

ఈ ప్రభుత్వం పేద ప్రజలందరికీ అండగా ఉండే ఇందిరమ్మ రాజ్యమని సభ ఏర్పాట్ల పరిశీలనలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలోనే రికార్డు స్థాయిలో 72,000 ఉద్యోగాలు ఇచ్చామని, రాబోయే రోజుల్లో మరిన్ని వేలాది నోటిఫికేషన్లు ఇస్తామని ప్రకటించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు సాగుతున్నాయన్నారు. ఇండ్ల నిర్మాణంలో ఒక్క రూపాయి లంచం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే నిధులు జమ చేస్తున్నామని, రూరల్ ప్రాంతాలకు 2.5 లక్షలు, అర్బన్ కు లక్ష ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు.అసంపూర్తిగా ఉన్న కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టులను త్వరలోనే పూర్తి చేస్తామని, రహదారుల అభివృద్ధి కోసం రూ. 22,000 కోట్లను సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేయడం విశేషమని తెలిపారు.ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, తోట దేవీ ప్రసన్న, వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్ర మోహన్,కమిషనర్ గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీపీ సునీల్ దత్ తదితరులు పాల్గొన్నారు.

## మన పిల్లల భవిష్యత్తు మన చేతుల్లో చైర్మన్ మోహన్ నాయక్



**కల్లూరు, జూన్ 28: ప్రజా జ్యోతి** పోలియో రహిత భారత్ లక్ష్యంగా ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ మోహన్ నాయక్ 0–5 ఏళ్ల చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. పట్టణంలోని జాతీయ రహదారి అంబేద్కర్ విగ్రహ సర్కిల్లో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్మన్ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు మన పిల్లల భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది అని అన్నారు. ఒక్కసారి పోలియో సోకితే జీవితాంతం వైకల్యం తప్పదు. కానీ రెండు చుక్కల మందుతో ఆ మహమ్మారిని శాశ్వతంగా తరిమికొట్టవచ్చు అని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, మండల అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, అంగన్వాడి టీచర్ వాణి, ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాన్ని ప్రారంభించిన కూరపాటి కిషోర్



**చింతకాని జూన్ 28ప్రజాజ్యోతి :** మండలంలోని చిన్నమండవ గ్రామానికి చెందిన మొగిలి రాధ కృష్ణ (లేటు)దంపతులకు ప్రభుత్వం మంజూరు చేసిన నూతన ఇందిరమ్మ ఇంటిలో గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.నూతన గృహాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, చిన్నమండవ గ్రామ జోనల్ ఇంచార్జ్ కూరపాటి కిషోర్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో..గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పర్చగాని వెంకట్రాములు,సీనియర్ నాయకులు మరీదు రామకృష్ణగౌడ్,ఉపసర్పంచ్ తంగిరాల మాధవినర్సింహారావు, మండల సేవాదళ్ అధ్యక్షుడు పర్చగాని సతీష్,వార్డ్ నంబర్స్ కాశీమాల కిరణ్ కుమార్,గుండ్ల అనిల్ కుమార్,మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు,మోచర్ల చంద్రశేఖర్,పర్చగాని వెంకటేశ్వర్లు,పర్చగాని సీతయ్య, మోర్ల గోవింద్,అరికోట్ల ఏషోబ్,కొండమేది నాగరాజు,కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## రెండు చుక్కలతో నిండు జీవితం

- విజయవంతమైన పల్స్ పోలియో కార్యక్రమం

**కారేపల్లి, జూన్ 28, ప్రజాజ్యోతి:** రెండు చుక్కలతో నిండు జీవితం ఆరోగ్యంగా జీవించవచ్చని సర్పంచ్ పూసం ఎల్లయ్య అన్నారు. ఆదివారం పోలియో నివారణ సందర్భంగా పోలియో చుక్కల వేసే కార్యక్రమం మండల వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బి. సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా గేటు కారేపల్లి లో సర్పంచ్ పూసం ఎల్లయ్య ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము పోలియో నివారణ కొరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా పోలియో నివారణ కార్యక్రమం చేపట్టింది, అందులో భాగంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి పోలియో నివారణ పై ప్రతి ఒక్కరము భాగస్వాములమై నివారణ కొరకు ప్రతి పిల్లలకు రెండు చుక్కలు వేయించాలని, జీవితంలో పోలియో రాకుండా నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసరావు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.



## మంచి మిత్రుని కోల్పోయాం

- మృతుడు బుడిగే శ్రీనుకు నివాళులర్పించిన కెమిస్ట్ అసోసియేషన్ సభ్యులు

**కారేపల్లి, జూన్29, ప్రజా జ్యోతి:**సింగరేణి మండల పరిధిలోని పేరుపల్లి గ్రామంలో సుదీర్ఘకాలంగా ఉపేంద్ర మెడికల్ ఫ్యాన్స్ అండ్ జనరల్ స్టోర్స్ పేరుతో మందుల వ్యాపారం చేస్తున్న బుడిగ శ్రీను(43)అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం ఆయన మృతదేహంపై కెమిస్ట్ అసోసియేషన్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మృతుడు శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపి ఓదార్చారు.పలువురు మాట్లాడుతూ పేరుపల్లి ప్రాంతంలో ఎంతోమందికి స్నేహితుడిగా, ఆపద బాంధవుడుగా, మృదుస్వబావిగా, అజాతశత్రువుగా అందరి మన్ననలు పొందిన శ్రీను మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని ఆయన లేని లోటు పూడ్చడం సాధ్యం కాదన్నారు.ఆయన కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ముందుకు సాగే విధంగా భగవంతుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. నివాళులర్పించిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,పేరుపల్లి సర్పంచ్ పద్మ వీరభద్రం, బి ఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోతు మనిషా లక్ష్మి మదన్లాల్,నాయకులు వాంకుడోత్ జగన్ నాయక్, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు,ఉన్నం వీరేందర్,తాత వెంకన్న, డొంకెన రవీందర్, గంగరబోయిన మురళి, కెమిస్ట్ అసోసియేషన్ సభ్యులు ఓరుగంటి రంగనాథ్,అనంతారపు వెంకటాచారి,సూర్యదేవర వెంకటేశ్వర్లు,వెంకట్ రెడ్డి, ఆమంచి బుచ్చిబాబు,వినోద్, పోలగాని శ్రీనివాస్,అజ్మీర నరేష్,మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు

- సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని రామన్నపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి ప్రారంభించారు.ఈ సందర్భంగా పరమేశ్వరి మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం అత్యంత అవసరమని తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రి సద్వినియోగం చేసుకొని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కొత్తపల్లి సుధాకర్ అంగన్‌వాడీ టీచర్ బొబ్బిళ్ళపాటి ఝాన్సీ రాణి, ఆశా వర్కర్లు వేల్పుల రత్నకుమారి కొత్తపల్లి వరలక్ష్మి కొత్తపల్లి రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారికి రెండు చుక్కలు తప్పనిసరి

- పోలియో రహిత సమాజానికి తోడ్పడదాం
- రామాపురం సర్పంచ్ మంద మంగమ్మ
- రామాపురం లో పల్స్ పోలియోను ప్రారంభించిన సర్పంచ్




**బోనకల్, జూన్ 28 (ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని రామాపురం గ్రామపంచాయతీ పరిధిలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆదివారం గ్రామ సర్పంచ్ మంద మంగమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంగమ్మ మాట్లాడుతూ.. "5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి రెండు చుక్కలు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు సహకరించాలిని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒక్క ఓటు కూడా వృధా కాకూడదు

- కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య బాలకృష్ణ



**బోనకల్, జూన్ 28 (ప్రజాజ్యోతి):** ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఒక్క ఓటు కూడా వృధా కాకుండా చూసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య బాలకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ఏ ఒక్క ఓటర్ ఓటు హక్కు కోల్పోకూడదనీ, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే మనం అప్రమత్తంగా ఉండాలనీ ఆయన కోరారు. బూత్ లెవల్ ఏజెంట్లు బి ఎల్ ఓ లు అందరూ యాక్టివ్‌గా ఉండి, ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సహాయం చేయాలని కోరారు. సర్ ఫారంలో తప్పులు ఉంటే వెంటనే మండల నాయకులు, స్థానిక నాయకుల ద్వారా సరిచేసుకోవాలని అన్నారు. ఎన్నికల సంఘం గ్రామాల్లో మరిన్ని హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలనీ అన్నారు. ఎవరి పేరూ తప్పుగా ఓటర్ లిస్ట్ నుండి తొలగించబడకూడదన్నారు. మన ఓటు – మన హక్కు –మన బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 30న రైతు ఆశీర్వాద సభ

- మండలంలో గడపగడపకు ప్రచారం



**ముదిగొండ జూన్ 28 (ప్రజా జ్యోతి )** ఈనెల 30న జరగబోయే రైతు ఆశీర్వాద సభకుతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర యావత్ మంత్రివర్గము ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు తెలంగాణ ప్రభుత్వ యంత్రాంగము అందరు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడానికి 17 బూత్ బూతులో గడపగడపకు వెళ్లి రైతు ఆశీర్వాద సభకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముదిగొండ గ్రామ శాఖ అధ్యక్షుడు మందారపు ఉపేంద్రావు, 2వ జోన్ ఇన్చార్జిలు కందిమల్ల వీరబాబు, ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు ఉసికెల రమేష్, 17వ బూత్ ఇంచార్జ్ కొమ్ము నరసింహారావు, 18వ బూత్ ఇంచార్జ్ బూరుగు శీను, 16 వ బూత్ ఇంచార్జ్ మల్లారపు వెంకటేశ్వర్లు, 21 వ బూత్ ఇంచార్జ్ బలంతు వెంకట్, ముదిగొండ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడుఇరుకు ప్రభాకర్, గ్రామ సీనియర్ నాయకులుఆలకుంట భద్రయ్య, లక్ష్మీనారాయణ చారి, మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు రక్షణ కవచం

- బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ
- చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉప సర్పంచ్ బానోత్ కొండ
- పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని నిర్మూలిద్దాం
- మండల వైద్యాధికారిని డాక్టర్ వేముల స్రవంతి



**బోనకల్, జూన్ 28(ప్రజా జ్యోతి) :** ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు రక్షణ కవచమని బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ అన్నారు. బోనకల్ మండల కేంద్రంలో ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఉప సర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ.. నిండు జీవితానికి రెండు చుక్కలు , ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు రక్షణ కవచమని, పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ఐదేళ్లలోపు చిన్నారులు తప్పనిసరిగా పోలియో చుక్కలు అవసరమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఈ విషయంలో నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలకి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. మండల వైద్యాధికారి వేముల స్రవంతి మాట్లాడుతూ... ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు.

పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమని తెలిపారు. అర్హులైన చిన్నారులెవరూ ఈ అవకాశాన్ని కోల్పోకుండా సమీప ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది లత, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బీసీ గురుకుల సమయ సారణిని మార్చాలి

- టిఎస్ యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ



**బోనకల్, జూన్ 28 (ప్రజాజ్యోతి ):** రాష్ట్ర ప్రభు త్వం గతంలో ఇచ్చి న హామీ మేరకు బీసీ గురుకుల పాఠశాలల సమయసారణి మార్చాలని ఆదివారం నాడు జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గురుకుల ఉపాధ్యాయులకు ప్యారిటీ స్కేల్స్ ఇవ్వాలని, రెండోవ శనివారం నాడు కూడా సెలవు ఇవ్వాలని, ప్రిన్సిపాల్ కు గెజిటెడ్ హోదా కల్పించాలని, పిజిటి పోస్టులు ఖాళీ ఉన్నచోట పదో తరగతి విద్యార్థులకు బోధిస్తున్న గురుకుల ఉపాధ్యాయులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని, లైబ్రరీనులకు నైట్ డ్యూటీ నుంచి మినహాయింపు ఇవ్వాలని, ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేసి కేర్ టేకర్స్ ను నియమించాలని, అన్ని గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, విద్యార్థులు సంఖ్య అనుగుణంగా గదులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురుకుల ఉపాధ్యాయులకు ఈ హెచ్ ఎస్ సౌకర్యం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున హాస్టల్ విద్యార్థుల చెకప్ కోసం ప్రత్యేక వైద్య సిబ్బందిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పిఆర్సిని అమలు చేయాలని, పెండింగ్ డీఏలను ప్రకటించాలని, సిపిఎస్ ఉపాధ్యాయుల ఏరియర్ బిల్స్ మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్న వివిధ బిల్లులను క్లియర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని, ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేసి ప్రమోషన్లు ఇవ్వాలని, తరగతికొక ఉపాధ్యాయుడు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సద్దాబాబు, మండల అధ్యక్షులు చిన్న రంగారావు, కోశాధికారి పి నరసింహ రావు, మండల ఉపాధ్యక్షులు పి.గోపాలరావు, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ జల్లా కోటయ్య, ఉపాధ్యక్షురాలు బి సౌభాగ్య లక్ష్మి, యు గంగాభవాని, నిర్మల, ఎం .నారాయణ, కే సురేష్, భాణోతు రమేష్, ఏ నాగేందర్, కే. లక్ష్మణరావు, యన్ నాగ మ హేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకురాలి కుటుంబానికి పరామర్శ

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ముదిగొండ, జూన్ 28( ప్రజాజ్యోతి)** ముదిగొండ మండలం వల్లబిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ నాయకులు సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు బిచ్చల భిక్షం మాతృమూర్తి బిచ్చల లక్ష్మమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యేలు కనకయ్య, తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారి ఆదినారాయణ, నాయకులు, కోటా రాంబాబు, దేవరపల్లి అనంతరెడ్డి, వట్టికూటి సైదులు పాల్గొన్నారు.

## ఖమ్మం కేంద్రంగా ఐటిడిఏ ఏర్పాటు చేయాలి

- తెలంగాణ గిరిజన సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి ఎం గన్యానాయక్



**నెల కొండ ప ల్లి, జూన్ 28 ప్రజా జ్యోతి:** ఖమ్మం కేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి ఎం గన్యానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నేలకొండపల్లిలోని స్థానిక శ్రీకర గార్డెన్స్ లో తెలంగాణ గిరిజన సంఘం పాలేరు డివిజన్ కమిటీ సమావేశం భూక్యా నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రైతు భరోసా డబ్బులను అర్హులైన గిరిజన రైతులందరికీ విడుదల చేయాలని, రెండు లక్షలు రుణమాఫీ చేయాలని, పాలేరు నియోజకవర్గంలో భూభారతిలో సమస్యలు ఉన్న గిరిజన రైతుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిరుపేద కూలీలందరికీ కూలి బందు 12 వేల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్ లో ఉన్న ట్రై కార్లు లోను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు భుక్య కృష్ణ, సంఘం సలహాదారులు, సీనియర్ నాయకులు భుక్య కృష్ణ, డివిజన్ కమిటీ సభ్యులు హలవత్ నరసింహారావు, హలవత్ రామీ, మంగతా, బాలు తదితరులు పాల్గొన్నారు.